తేది : **27-12-2020**

# <u>పత్రికా ప్రకటన</u>

## <u>ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ సెట్ - 2020</u>

**<u>ANUPGCET-2020:</u> విద్యార్థులు / కళాశాలల అభ్యర్థన మేరకు మొదటి దశ ధ్రువపత్రాల పరిశీలన / వెబ్ ఆప్షన్స్ ప్రక్రియకు చివరి తేదిని ఒక రోజు అనగా <u>28-12-2020 వరకు</u> పొడిగించబడింది. ఇప్పటికే ఆప్షన్స్ ఎంచుకొన్న అభ్యర్థులు మరలా వెబ్ ఆప్షన్స్‌ను మార్చుకునే అవకాశం కూడా <u>28-12-2020 వరకు</u> పొడిగించబడింది. మరియు సీటు పొందిన అభ్యర్థులు కోర్సు ఫీజును చెల్లించుటకు <u>04-01-2021 వరకు</u> అవకాశం కల్పించబడింది.**

**వెబ్ ఆప్షన్స్ ప్రక్రియలో కళాశాలలను ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు 29-12-2020వ తేది సాయంత్రం 5 గంటలకు సీట్ల కేటాయింపు జరుగుతుంది.**

**రిజిస్ట్రేషన్ రద్దు చేసుకొని సర్టిఫికేట్స్ వెనక్కి తీసుకోదలచిన విద్యార్థులు వారు ఎంచుకొన్న కళాశాలల వెబ్ ఆప్షన్స్‌ను 28-12-2020 వ తేది సాయంత్రం 5 గంటల లోపు తొలగించుకోవాలి. తరువాత వారి వద్ద ఉన్న రిసిప్ట్ ఆఫ్ సర్టిఫికేట్స్ కాపీతో విశ్వవిద్యాలయ కౌన్సిలింగ్ సెంటర్‌కు వచ్చి క్యాన్సిలేషన్ ఫీజు లేకుండా ఉచితంగా సర్టిఫికేట్స్ తీసుకువెళ్ళవచ్చు, లేదా రెండవ దశ కౌన్సిలింగ్ వెబ్ ఆప్షన్స్ ప్రక్రియలో పాల్గొని సీటు పొందవచ్చు.**

**అభ్యర్థులకు సీట్ కేటాయించిన తరువాత ఆ సీటు రద్దు చేసుకోదలచినచో కోర్సు ఫీజులో 10% (ప్రతి సంవత్సరం లానే) ను సీటు కాన్సిలేషన్ ఫీజుగా చెల్లించవలెను.**

**<u>ముఖ్య గమనిక:</u> అభ్యర్థులకు సీట్ల కేటాయింపు జరిగిన తరువాత వారికి కేటాయించిన (అలాట్ చేయబడిన) కళాశాలకు వారు చెల్లించవలసిన నిర్ణీత కోర్సు ఫీజు (జి.ఓ. యమ్.ఎస్. నెంబర్ 77, తేది 25-12-2020 ప్రకారం) ను <u>ఆన్‌లైన్ ద్వారా 04-01-2021 వ తేది లోపు</u> చెల్లించాలి. అడ్మిషన్స్ కార్యాలయ వెబ్‌సైట్ నుండి ఫైనల్ అలాట్‌మెంట్ కాపీని డౌన్‌లోడ్ చేసుకొని ఆ ఫైనల్ అలాట్‌మెంట్ కాపీని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ గారికి <u>05-01-2021 వ తేది సాయంత్రం 5 గంటల లోపు</u> సబ్మిట్ చేయవలెను. అలా సబ్మిట్ చేయనిచో వారికి కేటాయించిన సీటు రద్దు కాబడుతుందని అభ్యర్థులు గమనించవలెను.**

ఇతర వివరములకు అడ్మిషన్స్ కార్యాలయ నంబర్లు 0863-2346138 / 171, 9440258811 /22 లేదా ఈ మెయిల్ ఐడి : diranuadmissions@gmail.com సంప్రదించవలెను. Visit <u>www.anudoa.in</u>

**సం/-**
**డైరక్టర్**
**డి.ఓ.ఏ. ఏ.ఎన్.యు.**